శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు22ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి25124క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో55.038టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50,ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.211మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో పోటెత్తిన భక్త జన సందోహం, అమ్మవారికి ప్రత్యేక పూజలు





**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రావణ మాసం చివరి శుక్రవారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటే త్తారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నవావరణ పూజ,ఖడ్గమాల సహస్రనామార్చన,సామూహిక లక్షకుంకుమార్చన, పంచామృతాభిషేకం, నిత్య కళ్యాణం నిర్వహించారు. సాయింత్రం సామూహిక కుంకుమార్చన, పల్లకీ సేవలు వైభవంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి భక్తులకు త్రాగునీరు, క్యూ లైన్‌లో ప్రసాదం, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు : కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22, ప్రభాతవార్త** శుక్రవారం సాయంత్రం నెల్లూరు బారాషహీద్ దర్గా ప్రాంగణంలోని టూరిజం అతిథి గృహంలో ఆధునీకరించిన పర్యాటక శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యాలయం చాలా బాగుందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టూరిజం ప్రదేశాల్లో పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు, మ్యూజియంలు, బీచ్‌ల విశేషాలను, వసతి సౌకర్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఆహ్లాదం అందించడమే లక్ష్యంగా పర్యాటక కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు. తొలుత పర్యాటక శాఖ కార్యాలయ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యటక శాఖ అధికారి ఉషశ్రీ, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యోనెక్స్ సన్‌రైస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**నెల్లూరు సిటీ, ఆగస్టు 22, ప్రభాతవార్త** నెల్లూరు స్థానిక ఏసి సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియం నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాడ్మింటన్ అండర్ 15 ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ యొక్క ప్రారంభోత్సవంలో నారాయణ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఎండివేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ సీనియర్ బ్యాడ్మింటన్ ప్లేయర్, టిడిపి రాష్ట్ర నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, చౌదరి జ్యువెలర్స్ ఎండి రాకేష్ చౌదరి, 27వ డివిజన్ కార్పొరేటర్ మురహరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి అంకమ్మ చౌదరి, నెల్లూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మద్దిపాటి ప్రసాద్ రావు, ట్రెజరర్ గాదంశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క పోటీలలో 13 జిల్లాల నుంచి మొత్తం 238 మంది క్రీడాకారులు పాల్గొనగా 389 ఎంట్రీలు వచ్చాయి. ఈ యొక్క పోటీలు 22, 23, 24 తేదీల వరకు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కల ద్వారకనాథ్ అన్నారు.

## తాడేపల్లిలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితోఎమ్మెల్సీ భేటీ



**నెల్లూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త** తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డివైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డికలిశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డితో పలువిషయాలు చంద్రశేఖర్‌రెడ్డి చర్చించారు.

## రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త -వైద్యం** కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా కావాలని కొంతమంది దుష్ప్రచారం చేశారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు ప్రవాహానికి 25 అడుగుల లోతు ఉండాలి. కానీ పూర్తిగా మట్టితో నిండిపోవడం వల్ల నీళ్లు వెనక్కి వచ్చాయి అన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు గండి కొట్టి నీటిని బయటకు పంపించారన్నారు. నిజాలు తులుసుకోకుండా పనికట్టుకుని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. అమరావతిలో ఎంత వదర వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్ వాళ్ళు కాలువలు, రిజర్వాయర్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండడంతో ఇలా జరిగింది. ఒక కంపెనీవాళ్లు తమ ఆఫీస్‌కు వెళ్లేందుకు వాగు మీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. రాజధాని నిర్మాణ సమయంలో వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను అన్నారు. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కోవూరు,ఆగస్టు 22ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల జీవితాల్లో మరింత వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు ప్రాథమిక సహకార సంఘం ఆవరణంలో శుక్రవారం పడుగుపాడు, ముదివర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘాల్లో చైర్మన్లుగా, డైరెక్టర్లుగా సేవాభావం రైతులకు మేలు చేయాలనే తపన ఉన్న వారినే పాల కవర్గాల్లో ఎంపిక చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే రైతు బంధు పథకాన్ని తొలగించిందని, దానిని మరలా ఈ కూటమి ప్రభుత్వంలో పునరుద్ధరించి నామమాత్రపు వడ్డీతో అన్నదాతలకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. గత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కూడా రైతుల నుంచి ధాన్యం సేకరణ చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పడుగుపాడు సొసైటీ అభివృద్ధికి గతంలో చైర్మన్‌గా ఉన్న జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఎనలేని కృషి చేసి సొసైటీని మరింత అభివృద్ధిలోకి తీసుకువచ్చారన్నారు. సహకార సంఘాల పాలకవర్గాలు విత్తనాలు, ఎరువుల సరఫరాతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి రైతులను ఆదుకునే బాధ్యత వారిపై ఉందన్నారు. ఇటీవల కాలంలో ఇనమడుగు గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రగతి పథంలో దూసుకుపోతున్న పడుగుపాడు సొసైటీ మరింత అభివృద్ధి చెంది రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చేలా పాలకవర్గాలు కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, సొసైటీ చైర్మన్లు నాగారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, ముదివర్తి సొసైటీ చైర్మన్ తన్నీరు రాజయ్యలు ప్రసంగించారు. అనంతరం నూతన పాలకవర్గాల చేత ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి,గ్రామ సర్పంచ్‌లు విజయలక్ష్మి, అమరావతి, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, చెంబేటి పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, రాధాకృష్ణ, బాల రవి, నాటకరాణి వెంకట్, సుధాకర్, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు,, పడుగుపాడు సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, ముదివర్తి సొసైటీ సీఈవో సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు, బెల్లంకొండ విజయకుమార్, టవికుమార్, కూటమి నేతలు టి. సుబ్బారావు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పేదల పక్షపాతి : ఎమ్మెల్యే



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 14 నెలల్లోనే 3 కోట్ల 13 లక్షల మేర చెక్కులను రోగాల బారిన పడిన 262 వారికి అందజేయడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రెండు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కింద అవసరమైన వారికి ఇప్పటివరకు 14 సార్లు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కుల్లో కోవూరుకు చెందిన జి. మస్తానయ్యకు 71,900 .. ఎస్కే మునీర్‌కు 48000 చెక్కులను వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి,గ్రామ సర్పంచ్‌లు విజయలక్ష్మి, అమరావతి, ఎంపీపీ టి. పార్వతి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, చెంబేటి పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, రాధాకృష్ణ, బాల రవి, నాటకరాణి వెంకట్, సుధాకర్, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు,బెల్లంకొండ విజయకుమార్, టవికుమార్, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు, కూటమి నేతలు టి. సుబ్బారావు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అధ్యయనంపై కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 22,ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తమిళనాడు, చెన్నై పట్టణంలోని సి అండ్ డి ప్లాంట్, బయో మైనింగ్ ప్లాంట్, డోర్ టు డోర్ కలెక్షన్ విధానం, సత్యవేడులోని చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ లలో బృంద సభ్యులతో కలిసి నెల్లూరు నగర్ పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.



## కామాక్షితాయి అన్నదాన సదన్ వద్ద పోటెత్తిన జనం

### -సేవార్ధులపైన,సిబ్బందిపైన దౌర్జన్యం
### - ముఖ్యమైన రోజులలో పోలీసులను ఏర్పాటు చేయాలి



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో ముఖ్యమైన,పండుగ రోజులలో ఆలయానికి భక్తులు పోటేత్తుతున్నారు. అన్నదాన సదన్ వద్ద ఘర్షణలు జరుగుతున్నాయి. అన్నదాన సదన్ మాత్రం చాలా చిన్నది. భక్తులు తోసుకుంటుండగా సేవార్ధులు, ఆలయ సిబ్బంది వారిని వేచి వుండమని చెప్పినందుకు వారిపైన దౌర్జన్యానికి దిగుతున్నారు. శుక్రవారం నిత్యం ఆలయంలో సేవ చేసే ఒక సేవార్ధిపైన ఒక వ్యక్తి దౌర్జన్యం చేశారు. అలాగే మరో సేవార్ధిపైన కూడా ఓ వ్యక్తి దౌర్జన్యానికి దిగాడు. శుక్రవారం, ముఖ్యమైన రోజులలో కామాక్షితాయి సన్నిధిలో గతంలో పోలీసులు ఉండే వారు ప్రస్తుతం పోలీసులు లేక పోవడంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం నూతనంగా అన్నదాన సదన్ నిర్మాణం చేస్తు న్నారు. దానిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకొని వస్తే ఇటు వంటి సంఘటనలు జరగవని భక్తులు చెబుతున్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవ చూపి ఈ సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.



## చెరువుల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



**వింజమూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని యర్రబల్లిపాలెం చెరువు నుండి నేషనల్ హైవేకి టిప్పర్లతో తరలిస్తున్న మట్టిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు యర్రబలిపాలెం చెరువు నుండి నేషనల్ హైవే పనులకు తరలిస్తున్న గ్రావెల్ పరిశీలించి ఇరిగేషన్ ఈఈతో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. 12 వేల క్యూబిక్ మీటర్ల మట్టికి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారని, ఇప్పటి వరకు ఎనిమిది వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించాని, మిగిలినవి ప్రస్తుతం తరలిస్తున్నారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని సుమారు 145 చెరువుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చెరువులన్నింటికి అధ్యక్షులను నియమించడం జరిగిందని, వారి పర్యవేక్షణలో చెరువుల అభివృద్ధి జరుగుతుందన్నారు. చెరువుల లో పల నియంత్రణ లేకుండా గోతులు తీస్తున్నారని, ఇకపై అలా జరగకుండా క్రమ పద్ధతిగా చెరువు అభివృద్ధి చెందేలాగా మట్టిని తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి గండి పడకుండా పర్మిషన్ తోనే గ్రావెల్‌ను అధికారుల పర్యవేక్షణలో మట్టిని తరలించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా వింజమూరు నుండి నందిగుంటకు వెళ్లే రహదారి పక్కన ఎడమ చేతి వైపు ఉన్న ప్రభుత్వ భూమిలో నుడా లేఅవుట్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి, తద్వారా వింజమూరు అభివృద్ధికి కృషి చేయాలని ప్రణాళిక చేశామని, ఆ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

అదే విధంగా జలదంకి మండలంలో భూ వివాదం జరుగుతుందని, అక్క డికి వెళ్లి పరిశీలించి ఏమి జరుగుతుందో అధికారులు తెలుసుకోవాలన్నారు. కనుక అందరం కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, కే.శ్రీనివాసులు నాయుడు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ మాట్లాడుతూ ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు ఉన్నారని, వారి సేవలను కోవూరు ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, కమిటీ సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి, వంశీకృష్ణ, నాగమణిలు సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. రానున్న రోజుల్లో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నిధులతో ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆస్పత్రిలో వైరింగ్ కూడా ఇబ్బందిగా ఉందని, దానిని కూడా మార్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ లీలావతి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ మైనుద్దీన్, హెడ్ నర్స్ ప్రసూనలత, ఫార్మాసిస్ట్ నరసింహులు, ల్యాబ్ అసిస్టెంట్ కిషోర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో రోగులను చూసేందుకు వచ్చే బంధువులకు ఒక ప్రత్యేక షెడ్‌ను ఆస్పత్రి నిధులతో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యులు, ఆస్పత్రి కమిటీ సభ్యులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

## ప్రతి నెల 10వ తేదిలోగా ఎత్తు బరువు తూయాలి



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సంబంధించి ఎత్తు, బరువులను ప్రతి నెల 10వ తేదిలోగా తూచి సంబంధిత యాప్‌లో నమోదు చేసేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమా తెలిపారు. కోవూరులోని ఎన్‌ఎస్‌ఆర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఆట పాటలతో కూడిన విద్యను అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, తదితరులు ఉన్నారు.

## పబ్బులేటిపల్లికి అదనంగా ఆర్టీసి మరో ట్రిప్పు నడపండి విద్యార్థుల ఆందోళన




**సీతారామపురం ఆగష్టు 22 ప్రభాతవార్త :** సీతారామపురం నుండి డిజిపేట వైపు వెళ్ళే ఆర్టీసి బస్సు మరోక ట్రిప్పు నడపాలని కోరుతు శుక్రవారం పబ్బులేటిపల్లి గ్రామం వద్ద ఉన్న జాతీయ రహదారి కూడలి వద్ద విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉదయాన్నే ఉదయగిరి ఆర్టీసి డిపోకి చెందిన పల్లెవెలుగు బస్సు సీతారామపురం మండల కేంద్రం వైపుగా డిజిపేటకు బయలు దేరి తిరిగి వస్తుంది. అయితే బస్సు కేవలం ఒక్క ట్రిప్పు మాత్రమే తిరగడంతో ఎల్‌విఆర్ జూనియర్ కళాశాల ఎపి మోడల్ స్కూల్ ,సీతారామ డిగ్రి కాలేజి ,గౌతమి హైస్కూల్,జడ్‌పి హెచ్‌ఎస్ స్కూళ్ళలో చదివే విద్యార్థులు అధికంగా వుండడం అంతేకాకుండా ఇతరత్రా పనుల కోసం సీతారామపురం మండల కేంద్రానికి అనేక మంది బస్సులో వస్తుంటారు. సీతారామపురం డిజిపేట రోడ్డులో బస్సు కేవలం ఒక ట్రిప్పు మాత్రమే తిరగడం విద్యార్థులు ప్రయాణికులు అదే బస్సులో ఎక్కడంతో బస్సులో ప్రయాణించే విద్యార్థులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సులో కూర్చునేందుకు సీట్లు సరిపోకవపోవడంతో అనేక మంది నిలబడి డోర్ వద్ద విద్యార్థులు వేలాడుతు ప్రయాణాలు చేస్తున్నారు.గతంలో ప్రయాణిస్తున్న బస్సు నుండి జారిపడి పలువురు విద్యార్థులకు గాయాలు అయిన ఘటనలు ఉన్నాయి. ఈవిషయం గతంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేయడంతో కొద్ది రోజులుపాటు ఆర్టీసి బస్సు ఉదయం వేళ రెండు ట్రిప్పులు చొప్పన వేశారని తరువాత యదావిధిగా కేవలం ఒక ట్రిప్పుకే పరిమితమైందని విద్యార్థులు వాపోతున్నారు.ప్రతి రోజులు భయంగా భయంగా బస్సులో ప్రయాణించాల్సి వస్తుందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పరిమిత ప్రయాణికులకంటే ఎక్కువగా ప్రయాణికులు బస్సులో ఎక్కడంతో డ్రైవర్లు సైతం తీవ్ర ఇబ్బందుకు లోనౌతున్నారు.ఆర్టీసి ఉన్నతాధికారులు స్పందించి సీతారామపురం నుండి డిజిపేట వరకు వెళ్ళే ఆర్టీసి బస్సును మరోక సారి ట్రిప్పు వేసేలా చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బుగ్గేశ్వరాలయంలో మాస శివరాత్రి పూజలు



**అకలివలస(రాపూరు), ఆగష్టు22ప్రభాతవార్త :** మండలంలోని అకలివలస గ్రామస మీప ంలోని శ్రీ పెనుశిల అభయారణ్యంలో వున్న మహిమాన్వితమైన బుగ్గేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం బుగ్గేశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహి ంచారు. అనంతరం హోమం నిర్వహిం చా రు.తదుపరి వేదపండితుల వేదమం త్రోచ్ఛ రణల మధ్య శివపార్వతుల కళ్యాణమ హో త్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు.అకలివలస గ్రామానికి చెందిన దేగా రవీంద్రా రెడ్డి, దేగా లక్ష్మీ నరసారెడ్డి, వారి కుటుంభ సభ్యుల ఆధ్వర్యంలో బుగ్గేశ్వర స్వామి వారి మాస శివరాత్రి ఉత్సవాలు నిర్వహి ంచారే. ఈ కార్యక్రమంలో అకలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు.. జాతీయ స్థాయిలో గెలిస్తే 5 లక్షలు




**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** బు చ్చిరెడ్డిపాళెంలోని డిఎల్‌ఎన్‌ఆర్ హైస్కూ ల్‌లో ఈనెల 23,24 తేదిలలో వాలీ బాల్ ,త్రోబాల్ పోటీలు జరగను న్నా యి. 14 సంవత్సరాలు పై బడిన మహి ళలు, పురుషులు ఈ పోటీలలో పాల్గొ నవచ్చునని ఇషా పౌండేషన్ సభ్యులు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కన బరచిన వారికి 10 వేలు, జాతీయ స్థాయిలో గెలిచిన వారికి 5 లక్షలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. రిజిష్ట్రేషన్లుకు 766180 8710 నెంబర్‌కి సంప్రదించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇషా పౌండేషన్ గత 17 ఏళ్ళుగా పోటీలను నిర్వహిస్తుందని వారు తెలిపారు.

## కందుకూరు సత్యనారాయణకు రాష్ట్ర కోశాధికారి పదవి



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 22, ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సీనియర్ నాయకులుగా పార్టీకి విశిష్ట సేవలు అందిస్తున్న కందుకూరు సత్యనారాయణకు రాష్ట్ర కోశాదికారిగా బాధ్యతలు అప్పగించారు. ఆయనను రాష్ట్ర కోశాధికారిగా పార్టీ సీనియర్ నాయకులు పి.సురేందర్‌రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎస్.వంశీధర్‌రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధ్యతగా విధులు నిర్వహించండి



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఇటీవల తొలగించిన పింఛన్లలో ఏమైనా అర్హత ఉంటే అటువంటి వాటి వివరాలను వెంటనే పూర్తిస్థాయిలో నమోదు చేసుకుని కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద వారి వారి పరిధిలో హౌసింగ్‌కు , పింఛన్లకు సంబంధించి ఎవరు దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు తప్పక ఉండాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి ఉదయం, సాయంత్రం రెండుపూటలా ఫేస్ యాప్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా ప్రగతిపై సమీక్షించారు.

## అంగన్‌వాడీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీడీపీవో శారద అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో బుచ్చి, విడవలూరు మండలాలకు సంబంధించిన ఆయాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆయాలకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి కేంద్రంలో మెనూ చార్ట్‌ను గోడకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేంద్రాల వేళలను తప్పక పాటిస్తూ పిల్లలను తీసుకురావడమే కాకుండా సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉన్నారు.

## ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




**ఇందుకూరుపేట, ఆగష్టు 22, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామంకి శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ మైపాడు గ్రామానికి చెందిన నలుగురు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజానీకానికి కూటమి ప్రభుత్వంపై ప్రజానీకం పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ రెడ్డి, టీడీపీ అధ్యక్షులు ఏ కొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గంపల సుబ్రహ్మణ్యం, దాసరి విజయ్ కుమార్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సేవా సంఘానికి లోను మంజూరు




**అనుమసముద్రంపేట , ఆగస్టు22,ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలంలోని అనుమసముద్రం రైతు సేవా సంఘానికి 80శాతం సబ్సిడీ తో ఏఎస్‌పేట కెనరా బ్యాంక్ మేనేజర్ సహకారంతో డ్రోగో డ్రోన్ కంపెనీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ యోగేశ్వర్, అనుమసముద్రం రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ మునెమ్మ, భాగ్యలక్ష్మి సమక్షంలో జ్యోతి రైతు సేవా సంఘానికి డ్రోన్ పరికరాలను అందజేశారని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం




**ఉదయగిరి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్, రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు స్థానికులు సుమారు 62 మది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని రక్తదానం ప్రాణ దానంతో సమానమని వివరిస్తూ రక్తదానం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించే ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూ ఉంటాయని పేర్కొన్నారు. అలాగే ఎన్‌ఎస్‌ఎస్ ఫ్రోగ్రాం ఆఫీసర్ విక్రమ్‌ను అభినందించారు. రక్తదానం చేసి ప్రతి ఒక్క దాతను పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గోదాం నుంచి స్టీల్స్ తరలింపు అంగీకరించిన అధికారి



**ఉదయగిరి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని ఉదయగిరి హౌసింగ్ శాఖ ఏఈ రామకృష్ణ దుత్తలూరు హౌసింగ్ ఇన్‌ఛార్జ్‌గా ఏఈగా ఉన్నారు. ఆయనను గోదాము నుంచి స్టీల్ తరలింపుపై అధికారులు, పోలీసులు విచారించగా తానే స్టీల్ తరలించానని అంగీకరించారు. పొరపాటు అయింది, ఇకమీదట ఇటువంటి పనులు చేయను అంటూ లిఖిత పూర్వకంగా పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని హౌసింగ్ ఈఈ నారాయణరెడ్డి తెలిపారు.

## ఘనంగా మెగా స్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలు




**కలువాయి ఆగష్టు 22 ప్రభాతవార్త :** మెగాస్టార్ పద్మవిభూషణ్ కొణిదల చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను శుక్రవారం కలువా యిలోని చిరంజీవి అభిమానులు జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా మందిరం వద్ద అభ యాంజనేయస్వామి సన్నిధినందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బస్టాండ్ కూడలిలో భారీగా బాణా సంచా కాల్చి కేకు కట్ చేశారు. నాలుగు తరాలకు గుర్తుండిపోయే చెరగని ముద్ర వేసుకున్న చిరంజీవి సినీ చరిత్రలో ప్రజా సేవలో మైలు రాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా అభిమానులు ఆయనను కొనియాడారు. ఈకార్యక్రమంలో చిరంజీవి అబిమానులు పూల రమణయ్య,పెరంకొండ మనోహర్,శ్రీరాం వెంకటపతి, సుసర్ల శ్రీహరి, సుంకు రామకిషోర్, తోకల ప్రవల్లిక,నరేష్,గణేష్,కార్తిక్, జయంత్, జనసైనికులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేడుకలు



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవా చార్యులు, రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలోఅభిషేకం సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్ర దాయబ ద్ధంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా లక్షీకాంతమ్మ, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## కోనలో ఆదిలక్ష్మీ దేవికి ఆస్థాన సేవ,ప్రాకారోత్సవం



**పెంచలకోన(రాపూరు),ఆగష్టు22ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి శ్రావణమాసంలో చివరి శుక్రవారం రోజున ప్రత్యేకంగా ప్రాకారోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ఆస్థాన సేవ నిర్వహించి, తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశి స్వామి తదితరులున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి ఏర్పాట్లును ఆలయ ఇఒ పర్యవేక్షించారు.

## లాడ్జీల నిర్వాహకులు, టేక్ కేరర్స్‌తో అధికారుల సమావేశం నేడే

**అనుమసముద్రంపేట, ఆగస్టు22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక కామాక్షి కళ్యాణమండపంలో శనివారం ఉదయం 10గంటలకు లాడ్జీల నిర్వాహకులు, అద్దె రూముల నిర్వాహకులు, అక్కడ పనిచేసే సిబ్బంది, మానసిక రోగుల పర్యవేక్షకులతో వక్ఫ్‌బోర్డ్ దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుసేన్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని దర్గా ఇఒ తెలిపారు. కావున లాడ్జీల నిర్వాహకులు, అద్దె రూముల నిర్వాహకులు , రోగుల పర్యవేక్షకులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## సకాలంలో డీలర్లు సరుకులు ప్రజలకు అందించాలి



**కొడవలూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలోని రేషన్ డీలర్లతో తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలకు వచ్చే రేషన్ సరుకులను పక్కదారి పట్టించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. అదేవిధంగా నూతనంగా రేషన్ కార్డులను త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకులను అందజేయడంలో ముందంజలో ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుడు రేషన్ దుకాణానికి వెళ్లి తీసుకోవాలి, అదేవిధంగా 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు డీలర్లు ఐదు రోజుల ముందుగానే వారి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలి అలా లేని పక్షంలో పై అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పి ఏ సి ఎస్ చైర్మన్లులకు రైతులకు తోడ్పడాలి




**కొడవలూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రైతులకు పి ఏ సి ఎస్ చైర్మన్లు రైతన్నలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పట్ల పి ఏ సి ఎస్ చైర్మన్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా రైతులకు అనేక విధాలుగా తోడ్పడుతుంది. ఇది దృష్టిలో పెట్టుకొని చైర్మన్లు పని చేయాలన్నారు. యల్లయపాలెం పి ఏ సి ఎస్ చైర్మన్‌గా ఏ కుల వంశీధర్ రెడ్డి, సిట్టు నారాయణ, గుండాలమ్మపాలెం బద్వేల్ వినీల్ రెడ్డికి చైర్మన్ బాధ్యతలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. వారికి ఎమ్మెల్యే స్థానిక పి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శ్రీహరి రెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, కరకట మల్లికార్జున్, అమరేందర్ రెడ్డి, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులు పంది శ్రీనివాసులు ఇంత మల్లారెడ్డి, మండల టిడిపి యువ నాయకులు కోవూరు వెంకీ, బడుగు శ్రీనివాసులు, భూలోకం విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో పడి ద్విచక్ర వాహనదారుడు మృతి

**దగదర్తి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలో ఎక్సెల్ బైక్ మీద పోతున్న వ్యక్తి అదుపు తప్పి గ్రామానికి సమీపంలో ఉన్న మంగమూరు కాలువలో పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. వెలుపోడుకు చెందిన కొల్లు సురేష్ అనే వ్యక్తి వెలుపోడు నుంచి దగదర్తికి వస్తుండగా అతి వేగంతో రావడంతో అదుపు తప్పి కాలువలో పడ్డాడు. అది చూసిన కొంత మంది వ్యక్తులు 108కు ఫోన్ చేసి నెల్లూరు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సురేష్‌కి వివాహమై ఇద్దరు పిల్లలు అని చెప్తున్నారు. ఆ ప్రదేశంలో బైక్ మీద వెళ్తూ చాలా మంది కాలువలో పడి మృతి చెందారని, ఆర్‌అండ్‌బి రోడ్డుకి సమీపంలో కాలువ ఉండడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గమనించి ఆ రోడ్డు మార్గంన స్పీడ్ బ్రేకర్స్ వేయాల్సిందిగా, అంతే కాకుండా కాలువకి రోడ్డు పక్కన గోడ నిర్మించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎస్.బి.ఐ చే జన సురక్ష కార్యక్రమము..



**కావలి, 22 ఆగస్టు ప్రభాతవార్త:** విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం కావలి పట్టణ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తిరుపతి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఎస్.బి.ఐ. డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి,నెల్లూరు ఆర్.బి.ఓ.ఎస్.బి.ఐ.రీజినల్ మేనేజర్ మురళి నాయక్,నెల్లూరు ఆర్. బి. ఓ. ఎఫ్.1 మేనేజర్ పి. మల్లికార్జున్ బాబు,కావలి టౌన్ బ్రాంచ్ మేనేజర్ రమేష్‌లు పాల్గొని వినియోగదారులకు జీవన్ సురక్ష పథకం ను ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన,ప్రధాన మంత్రిసురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,వంటి పథకాలను ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ పథకాలను కలిగి ఉంట ేఎదయినా అవసరం ఏర్పడినప్పుడు, ప్రమాదం ఏర్పడినప్పుడు వెంటనే ప్రమాదబీమా కింద రు. 2,లక్షలు అందజేయడం జరుగుతుం దన్నారు.అలాగే జన్ ధన్ ఖాతాలు తెరచి, 10 సంవత్సరాలు పూర్తి అయిన వారందరు తప్పని సరిగా రీ ఈకెవైసి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఐ చీఫ్ మేనేజర్ లోకనాథం, మెప్మా సి ఎం ఎం.భారతి,వెలుగుఏపీఎం పీ.వీ కృష్ణారావు. పెన్షనర్స్ అసోసి యేషన్ సెక్రటరీ: కె. హరినారప రెడ్డి.విశ్వో దయ స్కూల్ హెడ్. మాస్టర్ పి.లక్ష్మి మాధవి. టి.శ్రీనివాసరావు,ప్రకాశ్రావు, స్టాఫ్ జ్యోష్న, భువనేశ్వరి, వెంకయ్య, కిరణ్, చక్రపాణి,బ్యాంకు ఖాతా దారులు, బ్యాంకు విశ్రాంత సిబ్బంది,పొదుపు మహిళలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగం హైస్కూల్‌లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు



**సంగం ఆగష్టు 22 ప్రభాతవార్త** సంగం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలను షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య, పాల్గొని షూటింగ్ బాల్ ఎంపికలు ప్రధానోపాధ్యా యులు బ ఙ్జయ్యతో కలిసి నిర్వహించారు. జి ల్లా నలుమూలల నుండి షూటింగ్ బా ల్ ఎంపికలకు హాజరై పోటాపోటీగా ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు బుచ్చిరెడ్డిపాళెం హై స్కూల్ లో శిక్షణ తీసుకుంటారని రమణయ్య తెలిపారు. శిక్షణ అనంతరం సెప్టెంబర్ 13,14 తేదిలలో బుచ్చిలో జరిగే రాష్ట్రస్థాయిలో షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కలిసిన మండల వైసిపి నాయకులు



**ముత్తుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలం చెందిన వైసిపి నాయకులు శుక్రవారం తాడేపల్లి లో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి బెయిల్ పై విడుదల రావడంతో ఆయన అభిమానులు నాయకులు కార్యకర్తలు ఆయనను శుక్రవారం కలిసారు. ముత్తుకూరు మండలం నుంచి ఎంపీపీ గండవరం సుగుణ మైనార్టీ నాయకులు అగ్ని (మస్తాన్), జడ్పిటిసి బందెల వెంకటసుబ్బయ్య, వల్లూరు సర్పంచ్ ప్రతాప్, గండవరం సూరి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అగ్ని, బందెల వెంకటసుబ్బయ్య మాజీ మంత్రికి శాలువాతో సత్కరించి పూలమాలవేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అగ్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాజీ మంత్రి పైన పెట్టిన కేసులు అన్ని నిరాధారమని ఈ కేసులన్నిటిలో కడిగిన ఆణిముత్యం లాగా బయటికి వచ్చి ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడతారని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు. త్వరలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజా సేవలో పాల్గొంటారని అన్నారు.

## మెప్మా పథకాలపై అవగాహన



**నెల్లూరు సిటీ, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మెప్మా పథకాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మిషన్ డైరెక్టర్ శ్రీ తేజ భరత్ అని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి లీలామణి తెలియజేశారు. నేడు ఆర్పీలతో జరిగిన సమీక్ష సమావేశంలో మెప్మాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా మెప్మా యొక్క ప్రగతి అన్ని రాష్ట్రాలకు ఒక ఆదర్శవంతంగా ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా ఈ మధ్యకాలంలో చేపట్టిన స్మార్ట్ స్ట్రీట్ అర్బన్ మార్కెట్ తృప్తి కాంటీను రాపిడో హోమ్ ట్రయాంగిల్ అరకు కాఫీ సూర్యఘర్ పీఎం ఆయుష్మాన్ భారతి ఎమ్మెల్సీ అవని బ్రాండ్లతో మెప్మా యొక్క ప్రగతిని ముందుకు తీసుకుపోతున్నారని సాహస ప్రోగ్రాం రేపు విజయవంతంగా చేయాలని తెలియజేశారు. అదే విధంగా మెప్మా ఆర్పీలకు ట్యాబులు ఇచ్చినందువల్ల డిజిటల్ యోగంలో మెత్త అన్ని కార్యక్రమాలు డిజిటలైజేషన్ చేయటం జరిగిందని ఎస్ఎస్సి ప్రొఫైలింగు ఎస్ఎల్ఎఫ్ ప్రొఫైల్ లింగు ఆడిటు అన్ని కూడా పారదర్శకత జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు అమలు జరుపుటలో ఆర్పీలు కీలకపాత్ర వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐబి అంకయ్య, ఏవో సుధాకర్,ఎస్ఎస్ కాంతయ్య, సి ఎం ఎం కవిత, జరీనా, సివోలు ఆర్పీలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**– కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ధర్నా**




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** విద్య రంగం సమస్యలు పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఎ నెల్లూరు జిల్లా కమిటీ, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా, అధికారంలోకి రాకముందు విద్యా ర్థులకు ఇచ్చిన హామీలు ఏవి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎస్ఎఫ్ఎ నెల్లూరు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ 6,400 కోట్లు విడుదల చేయాలని, జీవో నంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలని, హాస్టల్ విద్యార్థులకు నెలకు 3000 రూపాయలకు మెస్ బిల్లు పెంచాలి, పెండింగ్ బిల్లు విడుదల చేయాలని, అర్హులైనవారికి తల్లికి వందనం 15 వేల రూపాయలు ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలని, వి ఆర్ డిగ్రీ కళాశాలను పునః ప్రారంభించాలి, ఎయిడెడ్ కొనసాగించాలని, యూనివర్సిటీలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి, ఖాళీ పోస్టులు, విసి పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, హాస్టల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. సొంత భవనాలు నిర్మించాలని, ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్న జీవో నెంబర్ 35, 42 లను రద్దు చేయాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు వినతి పత్రం అందించారు.

## కాకాణి కలిసిన ఊటుకూరు నాగార్జున




**నెల్లూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ అరెస్టు చేసి 86 రోజులు నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎసిఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డిని యువజన విభాగం అధ్యక్షుడు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై ఇరువురు చర్చించుకున్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు, ఆగసు22,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, అనంతసాగరం, సంగం, చేజర్ల,ఏఎస్‌పేట, మర్రిపాడు మండలాల్లోని ఆసక్తి గల నిరుద్యోగ యువత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి బి.పావని కోరారు.జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి 20రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ కోరారు. ఆసక్తి గల యువతీ , యువకులు తమకు సమీపంలోని మండల కార్యాలయంలో, ఎపిఎంలను, కానీ ఎంపిడిఒలను కానీ, మెప్మా వారిని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్‌డిఒ తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని యువతీ యువకులు,నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ పావని కోరారు.

## 68వ సారి రక్తదానం చేసిన కండ్లగుంట



**కావలి,22 ఆగస్టు ప్రభాత వార్త:** సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు శుక్రవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో 68వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడును పలువురు రెడ్ క్రాస్ సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది సత్కరించారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, మధుబాబు నాయుడు విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు రక్తదానం చేయడం ప్రారంభించి, ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో అందరి కంటే ఎక్కువ సార్లు రక్తదానం చేసిన మధుబాబు నాయుడు యువతకు ఆదర్శప్రాయుడిగా, రక్తదానానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని అభినందించారు. మధుబాబు నాయుడు ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఉత్తమ రక్తదాత అవార్డులు పొందరిని అన్నారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రతీ మూడు లేదా నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం తన అలవాటుగా మారిందని అన్నారు. రక్తదానాన్ని ఒక బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం మధుబాబు నాయుడు తలసేమియా డే కేర్ సెంటర్ లో రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు, టీం సేవియర్స్ అధ్యక్షుడు యన్ ప్రణీత్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర లోకాయుక్త పై అవగాహన పెంచుకోవాలి



**బిట్రగుంట ఆగస్టు 22 ప్రభాతవార్త :** అవినీతిని నియంత్రించడానికి ఏర్పాటైన లోకాయుక్త చట్టంపై అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు.నష్టపోయిన ఫిర్యాదారుడు కేవలం 150 ద్వారా సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపినారు.గతంలో రాష్ట్ర లోకయుక్త చైర్మన్గా నిర్వహించిన జస్టిస్ సుభాష్ రెడ్డి లోకయుక్త వ్యవస్థకు వన్నె తెచ్చినారని పేర్కొన్నారు.న్యాయం కొరకు ఫిర్యాదు చేసిన వారికి అధికారులు ప్రజా ప్రతినిధులును విచారించి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగే విధంగా లోకయుక్త కృషి చేస్తుందని తెలిపినారు.ప్రజలు ప్రజాస్వామికి వాదులు పౌర సమస్యలు రాష్ట్ర లోకయుక్త చట్టము ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని దీని ద్వారా న్యాయం జరిగేందుకు దీన్ని వినియోగించుకోవాలని కోరినారు.

## కుప్పా ప్రసన్నకు అభినందనలు



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 22, ప్రభాతవార్త :** నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా ఎంపికైన బీజేపీ కార్యాలయ కార్యదర్శి, కుప్పా ప్రసన్నను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు అభినం దించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నూతనంగా డైరక్టర్‌గా ఎంపికైన కుప్పా ప్రసన్న శుక్రవారం కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. పార్టీలోని ముఖ్య నేతలు ఆమెను అభి నందించారు.

## మనుబోలు శ్రీధర్‌రెడ్డికే నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కిరీటం




**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 22, ప్రభాతవార్త :** నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్‌రెడ్డి నియామకం ఖరారైంది. ఈ మేరకు గురువారం సాయంత్రం అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ గుంటూరు డైరక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు వ్యవసాయ మా ర్కెటింగ్‌శాఖ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. చైర్మన్, వైస్ చైర్మన్‌తో కలిపి మొత్తం 20 మందితో కూడిన కమిటీకి, గుంటూరు డైరక్టర్ కార్యాలయం నుంచి ఆమోదం లభించింది. రాపూరు చంద్రశేకర్ కు వైస్ చైర్మన్ పదవి దక్కింది. ఇందులో డైరక్టర్‌గా భీమతాటి సుధాకర్, కల్లూరు శైలజ, శ్రీకొలను సురేఖ, నెల్లూరు శైలజ, కర్ణా నిర్మల, దాసరి లక్ష్మీ, షేక్ రోషన్ బి, కుంచనపల్లి శివకుమార్, ఈ.సురేష్, కుప్పా ప్రసన్న, ముక్కం సాయి లక్ష్మణ్, తుళ్లూరు బాబు, గునుకుల విజయలక్ష్మీ నియమితులయాయరు.

## బాబామియా మసీదును సందర్శించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

**– మసీదు అభివృద్ధిపై మత పెద్దలతో చర్చించిన వీబీఆర్**



**నెల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త :** నవపేటలోని బాబామియా మసీదును వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్‌తో కలిసి సందర్శించారు .ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులతో సమావేశమై వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించేలా చూస్తామని వేమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త –వైద్యం :** 33/11 కేవీ రేబాలవారి వీధి సబ్ స్టేషన్ రాంనగర్ ఫీడర్, 33/11 కేవీ మార్కెట్ యార్డు సబ్ స్టేషన్‌లోని 11 కేవీ నవాబు పేట ఫీడర్స్ లో ట్రీ కట్టింగ్ కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు. రాంనగర్ ఏ, సీ నగర్, పోలీసు స్టేషన్ చుట్టూ పక్కల, బాబు గిరిజన కాలనీ, నవాబ్‌పేట, ఎన్‌సీ బాలయ్య నగర్, గ్రంధాలయం వీధి, నజీర్ తోట పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయడం జరుగుతుంది. 11కేవీ గౌడ హాస్టల్ ఫీడర్ మైంటెనెన్స్ కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ ఉండదు. బాలాజీ నగర్, ఏసీ నగర్, గౌడ్ హాస్టల్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నామని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**అల్లూరు,ఆగష్టు 22,ప్రభాతవార్త:** నార్త్ మోపూర్ లోని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో విద్యార్థులకు శుక్రవారం నెల్లూరు మోడ్రన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు కంటిపరీక్షలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎంఈఓ రవీంద్రనాథ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టడం మా పాఠశాల ప్రధాన కర్తవ్యం ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల శారీరక,మానసిక అభివృద్ధికి తోడ్పడుతాయని తెలిపారు.డైరెక్టర్ ఖాజా రహమతుల్లా మాట్లాడుతూ మోడ్రన్ ఐ హాస్పిటల్ వంటి సంస్థల సమాజానికి అండగా నిలబడటం అభినందనీయమైన విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అధ్యాపక సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విఎస్‌యూకు ఎన్ఐఓటి రావడం గొప్ప అవకాశం

**–వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాస్ రావు**



**వెంకటాచలం,ఆగష్టు 22,ప్రభాత :** విక్రమసింహపూరి విశ్వ విద్యాలయంలో మెరైన్ బయాలజీ విభాగంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ(ఎన్ఐఓటీ) అవగాహన ఒప్పందం రావడం చాలా గొప్ప అవకాశం అని ఈ అవకాశాన్ని వినియోగించుకొని విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు మంచి అవకాశమని వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాస రావు పేర్కొన్నారు.ఈ ఒప్పందం పై విశ్వ విద్యాలయం లో మీడియా సమావేశంలో విసి మాట్లాడుతూ ఎన్ఐఓటి ద్వారా చెన్నై మధ్య అవగాహన ఒప్పందం ఆగస్టు 20న కుదిరింది.ఈ ఒప్పందం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్లు నిధులు మంజూరు కాబడ్డాయన్నారు.ఇందులో భాగంగా మెరైన్ బయాలజీ విభాగాన్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా అభివృద్ధి చేయనన్నట్లు విసి పేర్కొన్నారు.విద్యార్థులకు ఫెలోషిప్‌లు 2025-26,2026-27,2027-28 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫెలోషిప్‌లు ఇవ్వటం జరుగుతుందన్నారు.పీజి సెట్ ర్యాంక్ ఆధారంగా టాప్ 15 మంది విద్యార్థులకు నెలకు రూ.10,000/- చొప్పున,సంవత్సరానికి 10 నెలల పాటు,రెండు సంవత్సరాల కాలానికి మంజూరు చేయబడుతుంది.నాలుగువ సెమిస్టర్లో 6 నెలల పాటు 10 మంది విద్యార్థులకు నెలకు రూ.5000/- చొప్పున ఫెలోషిప్ ఇవ్వబడుతుంది.లాబరేటరీ ఎక్విప్మెంట్ కోసం రూ.2.12 కోట్ల నిధు కెటాయించబడ్డాయా.ఎన్ఐఓటి శాస్త్రవేత్తల ద్వారా గెస్ట్ లెక్చరర్స్ మరియు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడుతాయి.మెరైన్ బయాలజీ విద్యార్థులు,అధ్యాపకులు,రీసెర్చ్ స్కాలర్లు ఎన్ఐఓటీ లాబరేటరీ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది.విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగావకాశాలు కల్పించబడుతాయి.వర్క్‌షాప్‌లు,సెమిస్టర్లు,రీసెర్చ్ ప్రాజెక్టులు సంయుక్తంగా నిర్వహించబడుతాయి.ఈ అవగాహన ఒప్పందం సాధనలో మెరైన్ బయాలజీ విభాగం ఆచార్య సిహెచ్ విజయ కృషి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత,మెరైన్ బయాలజీ విభాగం హెడ్ డాక్టర్ ఎం.హనుమా రెడ్డి,డాక్టర్ సిహెచ్.వెంకట్రాములు,డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.సాయి ప్రసాద్ రెడ్డి,ఫైనాన్స్ ఆఫీసర్ చాముండేశ్వరి మరియు సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డికి మరో మారు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 22, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పి.సురేందర్‌రెడ్డిని మరో మారు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వరించింది. ఆయన విద్యార్థి దశలో కూడా ఏబీవీపీ నేతగా పని చేశారు. బీజేపీ జిల్లా కోశాధికారిగా మూడు దఫాలు జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగారు. గత 40 ఏళ్లుగా భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా పేరు తెచ్చుకున్నారు. ఈ కోవలో మరో మారు ఆయనను, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్.మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు.

## రైలు లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట ఆగస్టు 22 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో కొడవలూరు-పడుగుపాడు రైల్వే స్టేషన్ మధ్య ఎగువ లైన్ లో కెఎమ్.నెం 184 /3-5 పోస్టుల మధ్య,సుమారు 60-65 సంవత్సరముల వయసు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి,హౌరా నుండి బెంగళూరు వైపు వెళ్ళు గుర్తు తెలియని రైలు నుండి జారిపడుట వలన కలిగిన గాయములకు శుక్రవారం మృతుడు మరణించడం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.మృతి చెందిన వ్యక్తి ఎరుపు రంగు ఆఫ్ హాండ్స్ టీషర్ట్ మరియు నలుపు తెలుపు రంగుల పెట్టెల డిజైన్ కలిగిన షార్ట్ ధరించి ఉన్నాడన్నారు.కేసు నమోదు చేసి కేసును కావలి రైల్వే ఎస్సై కె.వెంకటరావు గారు దర్యాప్తు చేస్తున్నారు.

## కబడ్దార్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**కావలి మాజీ ఎంఎల్ఎపై జలదంకి మహిళాలోకం కన్నెర్ర**



**జలదంకి,ఆగష్టు22,ప్రభాతవార్త:** జలదంకి మహిళలు కావలిమజి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై ఆగ్రహావేశాలు వెళ్ళకక్కారు.కబడ్దార్ రామిరెడ్డిఅంటు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.తమ ఆరాధ్య నేత పేదలపాలిటపెన్నిది కావ్యా కృష్ణారెడ్డిపై హత్యాయత్నం చేస్తారా ఆయనజోలికొస్తే అంతు చూస్తాం ఏమనుకుంటున్నావో అంటు, కదంతొక్కారు. గత మూడురోజులక్రితం మండలపరిధిలోని అన్నవరం క్వారీలో రామిరెడ్డి రౌడిమూకలు విలేఖర్ల ముసుగులో మారణాయుదాలు,డ్రోన్లులతో రెక్కీనిర్వహించడం సిగ్గుచేటని నినదించారు.దీనిని నిరసిస్తు శుక్రవారం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతి 9వమైలు కెయు రోడ్‌వద్దకు కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అభిమానులు,మద్దతుదారులు,టిడిపి నాయ కులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య,టిడిపి మాజి మండల కన్వీనర్ చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి తదితర తెలుగుతమ్ముళ్ళ ఆద్వర్యంలో కదంతొక్కారు.రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వ్యతిరేకంగ పెద్దపెట్టున నినాదాలు చేశారు. చీకటివాగు బ్రిడ్జినుంచి 9వమైలు సెంటం వరకు రాస్తారోకొ నిర్వహించారు.ఎన్నడులేనంతగ నారీమణులు ముందుండి శాపనార్ధాతు పెడుతు ప్రతాప్‌కు మార్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఆయన దిష్టిబొమ్మను.పాదరక్షలతో ఎడాపెడావాయిస్తు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగ నాయకులు మాట్లాడుతు మానేత కావ్యాను రాజకీయంగ ఎదుర్కోలేక ఇలాంటి నీచ, నికృష్ట సాంప్రదాయానికి తెరలేపుతావ ఇంతటి దిగజారుడు తనానికి ఒడిగట్టడం ఏంటని ప్రశ్నించారు. నీరాజకీయ భవితకు చరమగీతం పాడుతామని ఘాటుగ స్పందించారు.కావ్యా కృష్ణారెడ్డి అంటే ఒకశక్తి, క్రింది స్తాయి నుంచి పైపైకి ఎగిసి నీకుంభస్థలాన్ని కొట్టారు. ఎవ్వరు ఎపుడు సాధించలేని అత్యదిక మెజారి టితో విజయం సాధించి కావలిలో చరిత్ర సృష్టించాడు.ఎంఎల్ఎగ అనతి కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి లోఎంత సాధించాడొ ప్రజానీకానికి తెలుసునని అన్నారు.మంచి నాయకుడి పాలనను అభినందిం చాల్సింది పోయి దుష్టపన్నాగాలు పన్నడం చరిత్ర క్షమించదని ఈసడించుకున్నారు.ఇకనైన బుద్దితెచ్చు కొనిమ ంచిగ మసలుకొ లేదంటే ప్రజాగ్రహంలో మాడిమసైపోతావని తీవ్రంగ హెచ్చరిం చారు. ఈ నిరసన కార్యక్ర మంలో నేతలు మేకల శ్రీనాద్‌రెడ్డి,నంద గోపాల్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి ,వేణు గోపాల్‌రెడ్డి ,కాకర్ల కృష్ణా రెడ్డి, గొట్టిగుండాల మాదవరెడ్డి,దగుమాటి శ్రీనివాసులరెడ్డి,పచ్చా పెంచలనాయుడు, గొట్టిపాటి ప్రసాద్‌నా యుడు ,తెలప్రోలు పెంచలయ్య,బిజెపినేత చల్లా హనుమారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నియంత్రించాలి



**కావలి,ఆగస్ట్ 22, ప్రభాతవార్త:** సమాజంలో తెలిసి తెలియని వయసులో ప్లిలలకు బాల్య వివాహాలు నిర్వహించడం ద్వారా వివాహ వ్యవస్థ బలహీన పడుతుందని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం బాల్య వివాహాల నిషేద చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించినారు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న బాల్య వివాహాలను నియంత్రించి బాల్య వివాహాలను నిషేద చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గిరిజన కాలనీలో పేదల నివసించే ప్రాంతాల్లో తెలిసి తెలియని వయసులో వివాహాలు నిర్వహిస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దానికి ముఖ్య కారణం నిరక్షరాశిత పేదరికం వలన ఇలా జరుగుతుందని వ్యక్తం చేశారు ఆడపిల్లలకైతే 18 సంవత్సరాలు నిండాలి బాలురుకైతే 21 సంవత్సరాలు వచ్చే వరకు ఆగి తదనంతరం వివాహాలు నిర్వహించుకోవచ్చునని తెలిపినారు.ఎవరైనా సరే బాల్య వివాహాలు నిర్వహించిన,ప్రోత్సహించిన చట్టరీత్యా నేరం జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపినారు.పౌర సంస్థలు ప్రజా ప్రతినిధులు సమాజం ప్రజలను చైతన్యపరిచి బాల్య వివాహాల నిషేద చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం కార్యకర్త జివి.శారద మహిళలు బి.రాములమ్మ,ఎన్.సుభాషిని, ఎన్.తిరుపతమ్మ, కే.అనిత మరియు గర్భవతులు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి



**కావలి,ఆగస్ట్ 22, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం కావలి మున్సిపాలిటీ పరిధిలోనీ మద్దూరు పాడు లో జరిగింది స్థానికుల సమాచారం మేరకు కావలి మున్సిపాలిటీ పరిధిలోని, మద్దూరుపాడు గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డు వద్ద ఉన్న దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు పెట్రోల్ బంకు ముందు సుమారు 40నుండి 45 సంవత్సరముల వయసుగల చెన్నైకి చెందిన కమలనాథన్ అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందడం జరిగింది వెంటనే వారు కావలి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది .

## కార్మికుల సమస్యలపై సిఐటియు అండగా ఉంటుంది




**కావలి,ఆగస్ట్ 22, ప్రభాతవార్త:** కార్మిక సమస్యలపై సిఐటియు యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి కె పెన్సిల్ నరసయ్య తెలియజేశారు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ పట్టణ మున్సిపల్ 1 కార్మికుల నాలుగవ మహాసభ శుక్రవారం షాదీ మందిర్ లో తురక సీనయ్య, లి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సిఐటియు యూనియన్ కార్మికులకు అండగా ఉండి ఆలుపెరగని పోరాటాలు చేస్తున్నదని తెలియజేశారు ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని గత ప్రభుత్వం కార్మి లకు అనేక హామీలను ఇచ్చి అమలు చేయలేదని ఇప్పటికి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కార్మికులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూస్తున్నదని తెలియజేశారు ఇది చాలా దుర్మార్గమని తెలియజేశారు ఇటీవల నెల్లూరులో కార్మికులను కాంట్రాక్టర్ కు అప్పగించడంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించి కార్మికులు విజయం సాధించారన్నారు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలని కూటమి ప్రభుత్వం కార్మికుల కు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా నిర్ధాక్షణంగా ఇంటికి పంపుతుందని ఇది చాలా బాధాకరమని వయస్సు పరిమితి పేరుతో తొలగించిన కార్మికుల పిల్లలను ఆక్వాస్ లో నియమించటలేదని తెలిపారు మునిసిపల్ కార్మికుల అందరినీ పర్మినెంట్ చేయాలని కార్మికులు పోరాడుతున్నారని కార్మికులను ఉద్యోగులని చూపిస్తున్నందున సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు కార్మికుల సమస్యలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే రహీన బేగం మాట్లాడుతూ కార్మికులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించే ఆలోచన ఈ ప్రభుత్వంలో కనపడటం లేదని తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులు చేయించడం మాత్రం కనపడుతుందని ఈరోజు మున్సిపల్ కార్మికుల తో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్నారని అయినా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై కృష్ణమోహన్, ఎస్ వెంకయ్య లు తోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జలదంకి బాబు కార్యదర్శిగా వై. క్రాంతి కుమార్ ఉపాధ్యక్షులుగా ఎల్ రాజ్యలక్ష్మి, పరుసు చిన్నమ్మ, జి.సినయ్య జాయింట్ సెక్రెటరీగా ఎం పోలయ్య, పాముల సీనయ్య ట్రెజరర్ గా ఎస్.కె షానావాజ్ లు తోపాటు మొత్తం 24 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## కీటక జనత, సీజనల్ వ్యాధులపై అవగాహన



**కావలి,ఆగస్ట్ 22, ప్రభాత వార్త:** ఫ్రైడే డ్రైడే సందర్భంగా కావలి మున్సిపాలిటీ లోని వైకుంఠపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పెంకుల ఫ్యాక్టరీ కాలనీ ప్రాంతంలో శుక్రవారం నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి .నాగార్జున రావు పాల్గొని కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఫ్రై డే డ్రై డే అవశ్యకత మరియు వెక్టార్ కంట్రోల్ మరియు హైజీన్ ఆప్లో కొత్త ఇష్యూ ప్రతివారంలో సోమ లేదామంగళ వారాలలో రైజ్ చేయాలని తెల్పుట జరిగింది. వర్షములు పడినపుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెందుతూ జ్వరాలు పెరిగే అవకాశం ఉన్నందున లార్వా సర్వే ఖచ్చితంగా నాణ్యతతో చేయాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో తీసే రక్తపూత నమూనాలను ల్యాబ్ కు సకాలంలో ఇవ్వాలని తెలియజేశారు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మరియు బోధకాలు వ్యాధుల లక్షణాలు గురించి నివారణ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమములో ఎస్ యు ఓ .టి లక్ష్మీ నరసయ్య,సి. ఓ .కేశవులు ఆరోగ్య సహాయకులు ఏఎన్ఎంలు మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం



**కోవూరు ఆగస్టు 22 ప్రభాతవార్త** పడుగుపాడు సహకార సొసైటీ పరిధిలో ఉన్న రైతులందరికీ మరింత మెరుగైన సేవలు అందించేలా ఎల్లవేళలా ఉంటామని తనకు ఈ పదవి ఇచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి ఎల్లవేళలా కృతజ్ఞుడుగా ఉంటానని పడుగుపాడు సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన నాగారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి డైరెక్టర్లు నాగిశెట్టి జయప్రకాష్ ఎన్ శ్రీనివాసులు చేత సొసైటీ సీఈఓ గోవర్ధన్ రెడ్డి ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీని మరింత ఆదర్శవంతంగా గతంలో పనిచేసిన సొసైటీ చైర్మన్ ల సలహాలు సూచనలు తీసుకుంటూ సహకార శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన రైతు సోదరులందరికీ ప్రజా ప్రతి నిధులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు

## అశ్వవాహనం పై వెంకయ్య స్వామి విహారం



**వెంకటాచలం,ఆగస్టు 22,ప్రభాతవార్త:** ఆరాధన ఉత్సవాలు భాగంగా శుక్రవారం ఐదవ రోజు వెంకయ్య స్వామిని అశ్వ వాహన సేవపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజల అనంతరం మేనతాళాలు మంగళ వాయిద్యాల నడుమ అశ్వ వాహన సేవ పై వెంకయ్య స్వామి ఆశీనులు చేసి గ్రామంలో భక్తులకు ధర్శనం ఇచ్చారు.ఆలయాన్ని వివద పుష్పాల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.అశ్వ వాహన సేవ ఉభయకర్తలుగా శ్రీగుదె శ్రీధర్,అరుణమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించి ఉభయకర్తలుచే మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గ్రామోత్సవం ముందు వివిధ రకాల దేవత మూర్తులు వేశాదారణతో నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.ఓం నారాయణ ఆది నారాయణ అంటూ భక్తులు వెంకయ్య స్వామి నామస్మరణతో గొల గమూడి గ్రామం మారుమ్రోగింది.ఉత్సవం ముందు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ ప్యాకెట్లు ప్రసాదాలు అందజేశారు.అదిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారికి కర్పూర నీరాజనం,టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**- రాత్రి వైభవంగా పెద శేష వాహన సేవ** విద్యుత్ కాంతులు,వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించి పెద శేష వాహన సేవపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో స్వామి వారిని అత్యంత వైభవంగా పెద శేష వాహనం నిర్వహించారు.ఉభయకర్తలుగా ఈదూరు రామ్మోహన్ రెడ్డి,సుప్రియ,రామ్ ప్రదీప్ రెడ్డి,లక్ష్మీ శర్వాణి వ్యవహరించారు.రాత్రి భక్తులకు ఉభయకర్తలకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.రాత్రి హైదరాబాద్ వారిచే కూచిపూడి,జానపద నృత్యాలు ఏర్పాటు చేశారు.

**- ఆరాధన ఉత్సవాల్లో** సింహ వాహన సేవ ఉదయం 10 గంటలకు ఉభయకర్తలుగా వేమూరు కిషోర్ కుమార్,నాగ వెంకట ఆరుణలత,వేమూరు వెంకటసాయి సాత్విక్ రాత్రి నిర్వహించనున్న గరుడ వాహన సేవకు శ్రీ బి.వి లక్ష్మీ,శ్రీ హేమంత్ రెడ్డి ఉభయకర్తలగా వ్యవహరించునున్నారు

## కార్యకర్తల సంక్షేమమే పార్టీ ధ్యేయం



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తుందని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జమ్మిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మల్లపాటి సుధీర్ కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున రూ. 5 లక్షల పాస్‌బుక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఏ పార్టీకి లేనంత ప్రత్యేక శ్రద్ధ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైనే ఉంటుందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కుయ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కుటుంబ సభ్యులకు వీపీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటూ వారికి రానున్న రోజుల్లో మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, చెంబేటి పెంచలయ్య, శ్రీనివాసులు నాయుడు, రాధాకృష్ణ, బాల రవి, నాటకరాణి వెంకట్, సుధాకర్, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్‌లు విజయలక్ష్మి, అమరావతి, ఎంపీపీ టి. పార్వతి, పడుగుపాడు సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, ముదివర్తి సొసైటీ సీఈవో సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనంను కలిసిన పిఎసిఎస్ చైర్మన్ గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్



**సంగం ఆగష్టు 22 ప్రభాతవార్త** సంగం పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండ్ల పల్లి శ్రీనివాస్ యాదవ్ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీర్వాదంతో సంగం పిఎసిఎస్‌ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో సంగం మండలాద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, పిఎసిఎస్ డైరక్టర్ పట్టాభిరామిరెడ్డి, తలుపూరుపాడు నాయకులు,నీటి సంఘం అద్యక్షులు బాబు, తదితరులున్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులు

## ఇంటింటికి పంపిణీ చేయాలి : జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22, ప్రభాతవార్త** ఈనెల 25 నుంచి ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్లో గల తన ఛాంబర్‌లో, జాయింట్ కలెక్టర్ కార్తీక్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విజయ్ కుమార్, జిల్లా పౌర సంబంధాల సంస్థ అధికారి అర్జున్ రావు రేషన్ డీలర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యవస్థలో అత్యంత పారదర్శకత కోసం నూతనంగా క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసిందన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది 25వ తేదీ నుండి నెలాఖరు లోపు ఇంటికి వెళ్లి అర్హులైన వారికి కార్డ్స్ అందజేయాల న్నారు. ఒకటో తేదీ నుంచి రేషన్ కార్డు పొందని వారు, వారి పరిధిలోని రేషన్ డీలర్లు వద్ద పొందాలన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ నుంచి దివ్యాంగులకు డీలర్లు ఇంటింటికి వెళ్లి అందజేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ అంకయ్య, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష కుంకుమార్చన



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శ్రావణమాస ఆఖరి శుక్రవారం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం రాత్రి అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సుహాసిని కాలనీలో సామూహిక వరలక్ష్మీ వ్రతం




**బుచ్చి ఆగస్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సుహాసిన కాలనీలో సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిగింది. 16 మంది ముత్తైదువులు వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ ఇనుగూరు సుబ్బారావు, ధర్మాన్ని గురించి వ్రత ప్రాముఖ్యతను గురించి వివరించారు. అందరూ చేతికి తోరణాలు కట్టుకొని ఒకరికి ఒకరు ముత్తయిదులు తాంబూలాలు ఇచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో వేదిక అద్యక్షులు తిప్పావర్జుల నరసింహమూర్తి, కార్యదర్శి సుధీర్, మహిళా ప్రముఖ్ అనిత,గుంజి నాగభూషణం, నేలనూతల శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

## గునుకుల విజయలక్ష్మీకి అభినందల వెల్లువ



**నెల్లూరు,ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య** వ్యవసాయ మార్కెట్ కమిటి ,ఏఎంసి కమిటి సభ్యురాలిగా ఎంపికైన గునుకుల విజయలక్ష్మీకి తెలుగుదేశం,జనసేన పార్టీల అభిమానులు, పుర ప్రముఖుల నుండి అభినందనల వెల్లువ వచ్చింది. ఇందులో భాగంగా జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, గునుకుల విజయలక్ష్మి దంపతులను ప్రముఖ వైద్యులు పోకలరవి, బలిజసంఘం సభ్యులు కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.ఈ సందర్భంగా గునుకుల దంపతులు మాట్లాడుతు తమకు పదవి రావటం పట్ల తమకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏఎంసి డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చిన మంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి పొంగూరు రమాదేవి, రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జనసేన పార్టీ జిల్లా పర్యవేక్షలకు, జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు పోకలరవి, బలిజసంఘం నాయకులు మునిరాజశేఖర్ , సుదామాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పి '4 కార్యక్రమంలో దత్తత తీసుకున్నరామచంద్రాపురం ఎస్‌సి కాలనీ సందర్శించిన ఎమ్మెల్యే

**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** పి 4 కార్యక్రమంలో భాగంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దత్తత తీసుకున్న బుచ్చిరెడ్డిపాళెం పట్టణం 20 వవార్డు పరిధిలోని రామచంద్రాపురం ఎస్‌సి కాలనీని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సందర్శించారు. స్దానిక సమస్యల గురించి అధికారులు,నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని వారితో సహకరించాలని కోరారు. కోత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ స్దలాలు, లాంటి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. 432 ఎస్‌సి కుటుం బాలు 42 ఎస్‌టి కుటుంబాలు ఉన్న రామచంద్రాపురం ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, నాయకులు మోర్ల మురళీ, కమీషనర్ బాలకృష్ణా, స్దానిక కౌన్సిలర్ కత్తి శ్రీదేవి, నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, కౌన్సిలర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రామ చంద్రాపురం నాయకులు కత్తి పెంచలయ్య, సునీల్,రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, బిజెపి నాయకులు గోలి సురేంద్ర,పలువురు సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



## భారీ మొత్తంలో గంజాయి పట్టివేత

### - రైల్వే పోలీసులపై ప్రశంసల వెల్లువ



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నెల్లూరు రైల్వే పోలీసుల తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొంతకాలంగా రైళ్లలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు నెల్లూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే చెన్నై నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు చిక్కారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శుక్రవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు, గంజాయి రవాణాను నిరోధించే చర్యల్లో భాగంగా రైల్వే పోలీస్ సిబ్బంది తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెల్లూరు, గూడూరు కావలి తదితర రైల్వేస్టేషన్లో తరచూ విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నెల్లూరు జిఆర్పి సిఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపడుతున్న సమయంలో ఒరిస్సా రాష్ట్రం రాయగడ్ నుండి చెన్నై వెళ్లే 18189 రైలు నుండి దిగిన ఒక మహిళ, మరొక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా చెన్నై నగరం ఫిషర్మెన్ పేటకు చెందిన పళని రాజేష్ వద్ద 14.5 కిలోల గంజాయి, అదే ప్రాంతానికి చెందిన జెబునిషా అనే మహిళ వద్ద 8 కిలోల గంజాయిని ప్యాకెట్ల రూపంలో పార్సిల్ చేయబడి ఉండడాన్ని గుర్తించారు. దాని విలువ రూ. 4.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్న రైల్వే పోలీసులు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ సుధాకర్‌తో పాటు రైల్వే ఎస్సై హరిచందన, ఆర్పిఎఫ్ ఎస్ఐ శివరావత్, కానిస్టేబుళ్లు జయప్రకాష్, మణికంఠ, కిరణ్ కుమార్ లను ఈగల్ ఐజి రవికృష్ణ, రైల్వే డిఐజి సత్య ఏసుబాబులు ప్రత్యేకంగా అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

## యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే అడ్డుకుంటాం

### - పరిశ్రమలకు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి వెల్లడి



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 22, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో యూరియా అక్రమ రవాణా, గోదాములలో అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు చేపడతామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.సత్యవాణి వెల్లడించారు. యూరియా నిల్వలు అక్రమ రవాణా పట్ల తీసుకోబోయే చర్యలపై శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా నిల్వల దుర్వినియోగం, నిరోధానికి ప్రత్యేక అంతర్గత స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి కఠినంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బృందాలు డీలర్ల గోదాములు, స్టాక్ పాయింట్లలో యూరియా సరఫరా, నిల్వలు, వినియోగంపై సమగ్ర స్టాక్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నా యన్నారు. పరిశ్రమలకు అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడం, క్రమం తప్పకుండా ఫీల్డ్ స్థాయి తనిఖీలు చేయడం, అలాగే ఏడీఏలు, ఏవోలు, విజిలెన్స్, ఎక్సైజ్, ఇండస్ట్రీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ట్రాన్స్ పోర్ట్ శాఖలతో సమన్వయం చేస్తూ పర్యవేక్షణ చేయడం వీటి ప్రధాన లక్ష్యమని వివరించారు. జిల్లాలోని రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. యూరియా ప్రధానంగా నిత్య అవసర ఆహార నియంత్రణ చట్ట పరిధిలోని నియంత్రణ కలిగి ఉందని, దీనికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ పై వరి, పప్పు ధాన్యాలు, నూనె పంటలు, కూరగాయాలు వంటి పంటలకు మాత్రమే సరఫరా చేస్తుందని, జామాయిల్, సుబాబుల్ వంటి కల్ప పంటలకు, ఇతర పంటలకు కాంప్లెక్స్ ఎరువులు వాడుకోవాలని ఆమె సూచించారు.

## పంటలను ఆశించే చీడపీడలను సకాలంలో నివారిస్తే ఖచ్చితమైన దిగుబడులు




**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 22, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలపై ఆశించే చీడపీడల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.సత్యవాణి సూచించారు. శుక్రవారం నెల్లూరు ముత్తుకూరు రోడ్డు, ఆకుతోట వద్ద గల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆగష్టు నెల శిక్షణ, పరిశీలన సమావేశం జరిగింది. సమావేశంలో సత్యవాణి ప్రస్తుత సీజన్లో పంటలను ఆశించే తెగుళ్ళపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పంటలపై చీడపీడలు ఉధృతమైతే తమకు తెలియజేసిన వెంటనే తాము స్వయంగా పంటల వద్దకు వచ్చి పరిస్థితిని అంచనా వేసి, తగు నివారణ పద్దతులు తెలియజేస్తామని వివరించారు. రైతులు ఇఆంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరక్టర్ ఐ.మురళి శాస్త్రవేత్త డాక్టర్ లలిత శివజ్యోతి, డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, ప్రసన్న రాజేష్, జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల ఏడీఏలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన వరం మైపాడు బీచ్

- మైపాడుకును కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబునాయుడు సంకల్పం
- బంగారమ్మ ఆలయ నిర్మాణంతో మైపాడు బీచ్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది
- పీ 4 కార్యక్రమం ద్వారా ఉప్పు కాలువలో సిల్ట్ క్లియరెన్స్‌కు ముందుకు వచ్చిన స్థానికులను అభినందనలు
- టూరిస్టుల భద్రత కోసం బీచ్‌లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం
- మైపాడు- నెల్లూరు రహదారిత్వరితగతిన పూర్తి చేసి మైపాడు అభివృద్ధికి కృషి
- శరవేగంగా జరుగుతున్న ముదివర్తి- ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణం ద్వారా తీర ప్రాంతం వాసుల ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది: ఎమ్మెల్యే



**ఇందుకూరుపేట, ఆగష్టు 22, ప్రభాతవార్త** మైపాడు బీచ్‌ను ఒక సమగ్ర ప్రణాళికతో కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి మైపాడులో నిర్వహించిన బీచ్ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధికి సంబంధించిన కార్యచరణపై జిల్లాకలెక్టర్, టూరిజం అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం బీచ్ సమీపంలో నిర్మిస్తున్న బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి ద్వార బందర ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మైపాడు బీచ్ సమీపంలో ఉన్న ఉప్పు కాలువలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పీ 4 కార్యక్రమం ద్వారా సిల్ట్ క్లియరెన్స్‌కు ముందుకు వచ్చిన స్థానికులను అబినందించారు. ఈ సిల్ట్ క్లియరెన్స్ చేయడం ద్వారా మత్స్యకారుల బోట్లు నేరుగా సముద్రంలో వెళ్లేందుకు రూట్ క్లియర్ అవుతుందన్నారు. దాదాపు 6 వేల మీటర్లు ఉన్న ఉప్పు కాలువలో కేరళ తరహా బోట్ రైడింగ్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. వీకెండ్స్‌లో కుటుంబ సమేతంగా సరదాగా గడపాలంటే నెల్లూరు జిల్లాలో ఉన్న ఏకైక పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్‌ను అభివృద్ధి చేయాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పర్యాటకులు నెల్లూరు నుంచి మైపాడు బీచ్ చేరుకోవడానికి రోడ్డు మార్గం ప్రధాన అవరోధంగా ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో కేవలం శిలాఫలకానికే పరిమితం అయి ఉన్న మైపాడు నెల్లూరు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కదలిక వచ్చిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. మైపాడు పర్యాటక రంగం అభివృద్ధి చెందితే హోటల్స్, రిసార్ట్‌లు, హోమ్ స్టేలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. టూరిస్టుల భద్రత కోసం బీచ్‌లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మైపాడు బీచ్‌తో పాటు ఇందుకూరుపేట మం డలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక ఇందుకూరుపేట మండలంలో లో ఓల్టేజి సమస్యను నివారించేందుకు కుడిత పాళెం వద్ద 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో శంకుస్థాపన పరిమితం అయి ఉన్న ముదివర్తి- ముదివర్తిపాళెం కాజ్‌వే నిర్మాణాన్ని వేగవంతం చేశామన్నారు. పెన్నానదిపై ముదివర్తి- ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణం పూర్తయితే ఇందుకూరుపేట- విడవలూరు మండలాల మధ్య ప్రస్తుతం గంటల్లో ఉన్న ప్రయాణ దూరం నిమిషాలకు చేరుతుందన్నారు. బ్యారేజ్ వద్ద నిల్వ ఉన్న నీళ్లు భూమిలోనికి ఇంకడం ద్వారా తీర ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ఉప్పు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకూరుపేట మండల వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించే విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని గత ప్రభుత్వ కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకుంటే తాను ప్రత్యేక చొరువ తీసుకొని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని ఒప్పించి ఇందుకూరుపేట లో ఉన్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని యధాస్థితిగా కొనసాగించేలా చేశానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇందుకూరుపేట తహశీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ నాగేంద్ర, టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, పీఎల్‌రావు, నరసింహులుతో పాటు టూరిజం, ఆర్‌అండ్‌బి అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, మైపాడు గ్రామ కాపులు పాల్గొన్నారు.